క్లుప్తంగా

ద్విచక్ర వాహనాలు దగ్ధం



కాలిపోయిన ద్విచక్ర వాహనాలు

బాడంగి: మండల కేంద్రం బాడంగిలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మూడు ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రామాలయం పక్కన, శివాలయలం ఎదురుగా గల కొరిపిల్లి అప్పలస్వామి కల్లంలో టైల్స్ గోదాం వెనుక పార్క్‌చేసి ఉంచిన ద్విచక్రవాహనాలు కాలిపోయాయి. పెట్రోల్ లీక్ కావడం, లేదా ఎండ కారణంగా మంటలు రావడంతో కాలిపోయి ఉండొచ్చని భావిస్తున్నారు. అప్పలస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ ఆర్.జయంతి తెలిపారు.

సర్వమత సమ్మేళనంతోనే ఐకమత్యం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న శంబంగి వేణుగోపాలనాయుడు, తదితరులు

బొబ్బిలి: సర్వమత సమ్మేళనంతోనే ఐకమత్యం సాధ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌ఛార్జి శంబంగి వేణుగోపాలనాయుడు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ముస్లింలు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, జేసీఎస్ పట్టణ ఇన్‌ఛార్జి రేజేటి ఈశ్వరరావు(విసు), ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అహ్మద్, ముస్లిం కోఆప్షన్ మెంబర్ రియాజ్‌ఖాన్ తదితరులున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలకు హాజరైన విద్యార్థులు

రాజాం సిటీ: మండలంలోని కంచరాం గ్రామంలో ఆదివారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ నెల 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహించినట్లు యువకులు తెలిపారు. విజేతలకు అంబేడ్కర్ జయంతి రోజున బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.

అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మోహనరావు

రాజాం సిటీ: సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నయమావళి అమలులో ఉన్నందున గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాజాం టౌన్ సీఐ డి.మోహనరావు అన్నారు. మండలంలోని ముద్దాడజోగివలస, గార్రాజుచీపురుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువకులు అదుపుతప్పిన సమయంలో గ్రామపెద్దలు సరిదిద్దాలని సూచించారు. వర్గాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపెద్దలపై ఉందన్నారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబఖండిలో ఫ్లాగ్‌మార్చ్



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రేగిడి: మండలంలోని అంబఖండి గ్రామంలో ఆదివారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణకు గాను ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో రాజాం రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్
- వస్త్రపురికాలనీలో జోరుగా ఎన్నికల ప్రచారం



రాజాం: వస్త్రపురికాలనీలో ప్రచారంలో డాక్టర్ తలే రాజేష్

రాజాం: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తారని రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు వస్త్రపురికాలనీలో ఆదివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. కాలనీలో పర్యటిస్తున్న ఆయనకు మహిళలు హారతులు ఇచ్చి స్వగతం పలికారు. అనంతరం రాజేష్ గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకరిస్తూ, ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సామాజిక పాలన జరిగిందన్నారు. ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఈ సంక్షేమం ఇలానే కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా మనమంతా గెలిపించుకోవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు ఎమ్మెల్యే బరిలో ఉన్న తనకు, ఇంకో ఓటును ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, యూత్ అధ్యక్షుడు వంజరాపు విజయ్‌కుమార్, పార్టీ నాయకులు చప్పటి పెంటయ్య, ఓలేటి గణపతి, జల్లేపల్లి అర్జునరావు, నెట్టి సూర్యనారాయణ, ఎస్.అప్పారావు, యూత్ అధ్యక్షుడు వంజరాపు విజయ్‌కుమార్, దూబ గోపాలం, ఆసపు సూర్యం, శాసపు వేణుగోపాలనాయుడు, తోట తిరుమలరావు, పాలవలస శ్యామ్‌సుందరరావు, పిచ్చుక శ్రీనివాసరావు, సలాది తులసీ, కె.నారాయణరావు, గొర్లె నారాయణరావు, విష్ణుపాత్రుని శంకరరావు, పిట్టా జగదీష్, కలమట శంకర్, ఆర్.జయరాం, గోకవలస బాబూరావు, యందవ చినబాబు, సత్యనారాయణ, సింబాల రాము, కోల్లా రమ్య, జేసీబీ శ్రీను, జినగం ఈశ్వరరావు, ముద్దన సత్యారావు, సలాది శ్రీను, రాజాం రూరల్ యూత్ అధ్యక్షులు గెడ్డాపు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మరింత సంక్షేమం



రాజాం సిటీ: దోలపేటలో ఎంపీ బెల్లానకు విజయ తిలకం దిద్దుతున్న మహిళ

- ఇంటింటి ప్రచారంలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

రాజాం సిటీ: రాష్ట్రంలో ప్రతి కుటుంబ సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌లు అన్నారు. పట్టణ పరిధి డోలపేటలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, కాలనీవాసులు వారికి హారతులిచ్చి, విజయ తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పాలన అందించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తు చేశారు. ఈ రోజు ప్రతి అక్కచెల్లెమ్మ మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నారని అన్నారు.



రాజాం సిటీ: ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ రాజేష్

2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో ప్రజలు ఎన్ని అవస్థలు పడ్డారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. నేడు కొత్తగా తప్పుడు హామీలతో ఓట్లు అడిగేందుకు టీడీపీ నాయకులు వస్తున్నారని, వారి నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో పార్టీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పాలవలస గోపి, గోకవలస బాబూరావు, కెంబూరు నారాయణరావు, శాసపు వేణుగోపాల్, గోకవలస కృష్ణమూర్తి, పొట్నూరు ప్రసాద్, పాలవలస శ్యాం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మరింత సంక్షేమం, అభివృద్ధి



తెర్లాం: లోచర్లలో ఎమ్మెల్యే శంబంగికి నుదుట తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళ

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

తెర్లాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి ఆయన్ను ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మండలంలోని లోచర్ల, తెర్లాం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. పేదల బతుకులు మారాలన్నా.. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా.. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. బూటకపు హామీలతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు ప్రజల మధ్యకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఈ ఐదేళ్లలో బొబ్బిలి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాను గుర్తుపై ఓటు



తెర్లాంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జీరావు, జెడ్పీటీసీ ప్రతినిధి గర్బాపు రామారావు, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు, డీసీసీబీ డైరెక్టర్ బోను అప్పలనాయుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు మర్రాపు జగన్నాథం, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు శేషగిరి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాజాం సిటీ: స్థానిక బొబ్బిలి రోడ్డులోని గోపాలపురం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఆ శాఖ ఏఈ ఓజేసీపీ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

తెర్లాం: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని లైబ్రేరియన్ సీహెచ్.కృష్ణమూర్తి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం 'చదువంటే మాకిష్టం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ రకాల పుస్తకాలను చదివించారు. విద్యార్థులు ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తక పఠనంతో అనేక కొత్త విషయాలు తెలుస్తాయని, విజ్ఞానం మెరుగుపడుతుందన్నారు.

చెరువుల్లో జలకళ



వన్నలిలో జలకళ సంతరించుకున్న అన్నారాయునిచెరువు

రేగిడి: మండువేసవిలో కూడా మండలంలోని అన్ని పంచాయతీల్లో సాగునీటి చెరువులు జలకళతో కనిపిస్తున్నాయి. గతేడాది ప్రణాళికాబద్ధంగా చెరువుల్లో ఉపాధిపనులు చేసి, పూడికలు తొలగించారు. కాలువలు, వర్షాల ద్వారా వచ్చిన నీరు చెరువుల్లో చేరి నిల్వ ఉంది. దీంతో పాటు ఇటీవల కురిసిన వర్షాలు, మడ్డువలస ప్రాజెక్టు నుంచి నీటిని విడిచిపెట్టడంతో చెరువుల్లో జలకళ సంతరించుకుంది. మండలంలో మొత్తం 128 సాగునీటి చెరువుల్లో పశువులకు, సాగునీటి అవసరాలకు సరిపడేంత నీరు ఉందని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ హరనాథరావు వెల్లడించారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

రేగిడి: మండలంలో బూరాడ జంక్షన్, సంకిలి, ఉంగరాడ మెట్ట తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై పోలీసులు ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎస్ఐ ఇ.శ్రీనివాసరావు తెలిపారు. సంకిలి, బూరాడ జంక్షన్‌లు వద్ద రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, అక్కడ నిత్యం సిబ్బంది తనిఖీలు చేస్తున్నారని అన్నారు. మద్యం, నగదు తరలింపుపై నిఘా పెట్టినట్లు చెప్పారు.

ఆహార నియమాలతోనే ఆరోగ్యం పదిలం

రాజాం సిటీ: ప్రతి ఒక్కరు మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జీఎంఆర్ ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్ఎస్‌వీ ప్రసాద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన ఆహారం నియమాలు పాటించకపోవడం, పని ఒత్తిడి కారణంగా ప్రజలు అసంక్రమణ వ్యాధులకు గురౌతున్నారని అన్నారు. జీవనశైలిని మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. తగినంత నీరు, సమతుల ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి చేయాలని సూచించారు. డోలపేట చెక్‌పోస్టు వరకు



దోలపేట వద్ద మానవహారం నిర్వహిస్తున్న జీఎంఆర్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ర్యాలీగా వెళ్లి, అనంతరం మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ కేవీఎస్ ప్రసాద్, డాక్టర్ వి.రాంబాబు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మేమంతా..



పార్టీలో చేరిన వారితో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, నాయుడువలస గ్రామపెద్దలు

- టీడీపీలో చేరినట్టు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు
- స్పష్టం చేసిన నాయుడువలస, పాలవలస కార్యకర్తలు

రామభద్రపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు మేలు జరిగిందని, తామంతా సీఎం వైఎస్ జగన్‌తోనే ఉంటామని నాయుడువలస, పాలవలస కార్యకర్తలు తెలిపారు. మండలంలోని నాయుడువలస, పాలవలస గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు బొబ్బిలి కోటలో ఆదివారం టీడీపీలో చేరినట్లు సోషల్ మీడియా, ఎల్లో మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని తేటతెల్లమైంది. స్థానిక పార్టీ కార్యాలయంలోని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి నడిమింటి సత్యం, లెంక శ్రీనివాసరావు సమక్షంలో ఆయా గ్రామాలకు చెందిన 57 కుటుంబాలు ఆదివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకున్నారు. నాయుడువలసకు చెందిన బొంగు మహేష్, పెదపెంకి గణపతి, పాలవలసకు చెందిన దువ్వు అప్పలనాయుడు, దువ్వు లక్ష్మణ, మామిడి వెంకటరమణ, సాకేటి శివ, గర్బాపు అప్పలనాయుడు, జలగాపు భాను తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. తామంతా టీడీపీలో చేరినట్లు చేస్తున్న ప్రచారంలో నిజం లేదనన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తామంతా లబ్ధిపొందుతున్నామని, టీడీపీలోకి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఇక నుంచి మోసపోవడానికి సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు, మండల యూత్ అధ్యక్షుడు పత్తిగుళ్ల ఏక్‌నాథ్, మండల ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు, నాయుడువలస గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కైలాంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

మెంటాడ: మండలంలోని కైలాం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొరను, ఎంపీ అభ్యర్థి తనూజా రాణిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కైలాం సర్పంచ్ గండి శ్యామలాదేవి, ఉప సర్పంచ్ బోగిల సత్యం, మాజీ సర్పంచ్ ఠాగూర్ నాయుడు, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు రాయిపిల్లి రామారావు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, జేసీయస్ కన్వీనర్ త్రినాథ, పార్టీ నాయకులు గండి సింహాద్రి, గండి నారాయనప్పుడు, రెడ్డి రాజాప్పాలనాయుడు, కిలపర్తి మధు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్ పార్కులో పారిశుద్ధ్య పనులు

రాజాం: పట్టణంలోని వైఎస్సార్ పార్కులో ఆదివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. చెరువులోని చెత్తాచెదారాన్ని కార్మికులు తొలగించారు. పార్కులో సేదతీరేందుకు వచ్చినవారికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువులో వేయవద్దని సూచించారు. ప్రతీ రోజు ఒక కార్మికున్ని చెరువు వద్ద పహారా ఉంచుతున్నామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.ప్రసాద్ తెలిపారు.

పశుగ్రాసం సాగుపై ఆసక్తి

రేగిడి: మండలంలో పలు గ్రామాలకు చెందిన రైతులు పశుగ్రాసం పెంచేందుకు ఆసక్తి చూపుతున్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందడంతో పాడిఆవులు పెంచుతున్న రైతులు పశుగ్రాసం కొరతలేకుండా చేసుకునేందుకు ముందుగానే దృష్టిసారిస్తున్నారు. వావిలవలస, అంబఖండి, సంకిలి, ఉంగరాడ తదితర గ్రామాల్లో పశుగ్రాసం అధికంగా సాగులో ఉంది. పశుసంవర్ధకశాఖ ద్వారా విత్తనాలు పొందడంతో పాటు పొలాల్లో పెంచుతున్న ఈ గ్రాసం వలన మంచి పాల ఉత్పత్తి వస్తుందని పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ వెల్లడించారు.

ఉపాధి నిధులతో కందకాల ఏర్పాటు

రేగిడి: ఉపాధిహామీ పథకం ద్వారా రైతులు సాగు చేస్తున్న పండ్ల తోటలకు కందకాలను ఏర్పాటు చేసుకోవాలని ఏపీఓ ఎస్.హరనాథ్ సూచించారు. మండలంలోని నాయరాళ్లవలస, లచ్చన్నవలస, గుళ్లపాడు, ఉంగరాడ తదితర గ్రామాల్లోని పండ్ల తోటల్లో రైతులు ఏర్పాటు చేస్తున్న కందకాలను ఆదివారం ఆయన పరిశీలించారు. ఉపాధిహామీ పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కందకాలు ఏర్పాటు చేసుకోవడం వలన దిగుబడులు పెరగడంతో పాటు మొక్కలు ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. వర్షాలు కురిసేటప్పుడు నీటిని నిల్వ చేసుకునేందుకు ఈ కందకం ఎంత ఉపయోగపడుతుందన్నారు.

దడ పుట్టిస్తున్న భానుడు



నిర్మానుష్యంగా ఉన్న రామభద్రపురం మండల కేంద్రంలోని రహదారి

రామభద్రపురం: వేసవి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఆదివారం రామభద్రపురం మండల కేంద్రంలో 41 నుంచి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు చెపుతున్నారు. ఎండ తీవ్రతకు ఉదయం 10 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లేవారు గొడుగులు వెంటతీసుకుని వెళ్లారు. వ్యాపారాలు లేక దుకాణాలు బోసిపోయాయి.

వైఎస్సార్ పేరుతో ఓట్లు రాబట్టుకునేందుకే..

- కోండ్రు నోటి వెంట వైఎస్సార్ మాట
- ప్రజలను తప్పుతోవ పట్టించేలా ప్రచారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లావేటి రాజగోపాలనాయుడు, తదితరులు

రాజాం: రాజాం టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నామస్మరణ చేస్తున్నారు. ఈనెల 6న రాజాం మండలం పెనుబాకలో కోండ్రు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చాలా మంచి వారని, ఆయనతో అత్యంత సన్నిహితంగా వివేకానందరెడ్డి ఉండే వారని చెబుతూ జగన్మోహన్‌రెడ్డి మాత్రం అలా కాదని ఓటర్లకు ఏదో చెప్పబోయారు. కోండ్రు నోటి వెంట వైఎస్సార్ ప్రస్తావన రావడంతో ఓటర్లు అవాక్కయ్యారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై విమర్శలు చేసేందుకు అతని తండ్రినే అడ్డుపెట్టుకుని ప్రసంగించడంపై మండిపడ్డారు.

మహానేత పేరు చెప్పి ఓట్లు దండుకునేందుకే..

ఇదిలా ఉండగాటీడీపీ అభ్యర్థి కోండ్రు పెనుబాక సభలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ప్రస్తావించడాన్ని రాజాం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పుపట్టారు. టీడీపీ ప్రజలకు ఏమి చేసిందో, చంద్రబాబు ఏమి ఉద్ధరించారో, మంత్రిగా మీరేమి చేశారో చెప్పుకోవాలే తప్పా తమ పార్టీకి చెందిన వైఎస్సార్‌ను ప్రస్తావిస్తే సహించేదిలేదని ఆ పార్టీ రాజాం మండల అధ్యక్షులు లావేటి రాజగోపాలనాయుడు హెచ్చరించారు. ఆదివారం రాజాంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాజాం టీడీపీ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుందని ఆరోపించారు. ఏ సభలో ఏమి మాట్లాడాలో తెలియక తికమకపడుతున్నారని విమర్శించారు. గతంలో మంత్రిగా పనిచేశాననే భావన కూడా లేకుండా ఓ సారి వైఎస్సార్‌ను పొగడడం, మరో సారి జగన్మోహన్‌రెడ్డిని విమర్శించడం చేస్తున్నారని తప్పుపట్టారు. మంత్రిగా పనిచేసినంత కాలం రాజాంకు ఏ ఒక్క ఉపకారంచేయలేని కోండ్రుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, వారిని దారిమళ్లించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. చంద్రబాబు ఐదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయలేదని, ప్రజలు ఆయనకు ఎందుకు ఓటువేయాలని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌కి రాజాం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఓటర్లు ఇస్తారని జోస్యం పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బండి నర్సింహులు, పార్టీ రాజాం మండల యూత్ అధ్యక్షుడు గెడ్డాపు అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముల్ల చిన్నంనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు, రాజాం పట్టణ యూత్ అధ్యక్షులు వంజరాపు విజయ్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కోనారి అప్పారావు, దోసరి సర్పంచ్ తులసినాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ముదిలి జనార్ధనరావు తదితరులు ఉన్నారు.